TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY


విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 295 | బుధవారం జులై 02 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్లకు అంకురార్పణ: మంత్రి ఉత్తమ్




2లో

## భూదాన్ భూముల్లో ప్రహరీగోడ నిర్మాణం.. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు



2లో

## రైల్వే సూపర్ యాప్ వచ్చేసింది.. ఇక అన్ని సేవలూ ఒకేచోట




2లో


# కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం



- జలాల విషయంలో రాజీ లేదు: తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో ఎటువంటి రాజీ ఉండదని, ఇందుకోసం రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాటం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.
- మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు: గత పదేళ్లుగా సాగునీటి శాఖను చూసిన కేసీఆర్, హరీశ్‌రావు తెలంగాణకు నష్టం చేశారని ఆయన ఆరోపించారు.
- 2015 ఒప్పందంపై అభ్యంతరాలు: 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని, 68% జలాలు ఏపీకి కేటాయించినా అభ్యంతరం లేదని 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు "మరణశాసనం"గా మారాయని పేర్కొన్నారు.
- కృష్ణా జలాల కేటాయింపులు: కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా తెలంగాణకే ఎక్కువ వాటా దక్కాలని, అయితే ప్రాజెక్టులు పూర్తికాకపోవడం వల్ల కేటాయించిన 299 టీఎంసీలను కూడా వాడుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

హైదరాబాద్: తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి (%=వఋుత్‌ష్ట్ర =వసంఎ%) అన్నారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.





"నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి.
కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తిచేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోంది.
ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల చేపట్టారు. దాన్ని పక్కనపెట్టి కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతలు చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ. లక్షల కోట్లతో నిర్మించారు. అంత ఖర్చు చేసి 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు. గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్ మాట్లాడారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారు?ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయి? మిగులు జలాలతోనే బనకచర్ల నిర్మిస్తున్నామని ఏపీ చెప్తోంది.

మిగతాది 2లో

# రెవెన్యూ సదస్సులో

## వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన




» రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అర్హత ఉన్న వాటిని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.
» ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరిపి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు.
» అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, ఆధారాలను ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి తెలిపారు.

మిగతాది 2లో

# చందానగర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

హైదరాబాద్: నగరంలోని చందానగర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అరుణ (30) ఆత్మహత్య చేసుకున్నారు. భర్తతో గొడవల వల్ల మనస్తాపం చెందిన ఆమె.. ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌కు చెందిన అరుణ.. నల్లగండ్లలో భర్తతో కలిసి ఉంటున్నారు. 2023లో మహారాష్ట్రకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నిలేష్ పాటిల్‌ను ఆమె పెళ్లిచేసుకున్నారు. ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె.. తన గదిలోకి వెళ్లి చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.



## ప్రభుత్వ అలసత్వంతోనే

### పాశమైలారం ఘటన: ఎమ్మెల్సీ కవిత

పటాన్‌చెరు: పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పటాన్‌చెరులోని ధ్రువ ఆస్పత్రిలో ప్రమాద బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ప్రభుత్వ అలసత్వం కారణంగానే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. పరిశ్రమల్లో సేఫ్టీపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. బాధితులకు గ్రీన్ ఛానల్ ద్వారా సాయం అందించాలన్నారు.



## పాశమైలారం ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.లక్ష తక్షణసాయం అందజేత



పటాన్‌చెరు: పాశమైలారం ఘటనలో మృతిచెందిన కార్మికుల కుటుంబీకులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించింది. ఈ ప్రమాదంలో 36 మంది మృతిచెందగా.. 13 మందిని గుర్తించారు. వారి మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రూ.లక్ష చొప్పున తక్షణ సాయాన్ని అందజేశారు.

## బనకచర్ల విషయంలో కాంగ్రెస్ మొద్దునిద్రను లేపింది భారాసనే



హైదరాబాద్: ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ మొద్దునిద్రను లేపింది, ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరగని పోరాటం చేసింది భారాసనేనని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌పై హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు.

మిగతాది 2లో

# సంపాదకీయం

## ఎమర్జెన్సీతో తలపడిన ఒక తరం యువ కార్యకర్తలు

శ్రీమతి ఇందిరా గాంధీ 1975లో ప్రకటించిన ఎమర్జెన్సీ%ే%ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమైన పోరాట సందర్భంగా, రాజ్యాంగ హక్కుల బోలుతనాన్ని వెల్లడించేదిగా, నిరంకుశ అధికారం తలెత్తడానికి దారితీసిన పరిస్థితిగా ముందుకు వచ్చింది. ఎమర్జెన్సీ ప్రకటనను, దేశ ప్రజానీకం మీద నిరంకుశ పరిపాలన శాశ్వతంగా రుద్దడానికి చేపట్టిన దుర్మార్గపు చర్యగా సి.పి.ఐ (యం) నాయకత్వం తొలుత భావించింది. సుదీర్ఘ కాలంపాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పాతర వేసే అవకాశం ఉన్నదని అంచనా వ్యక్తం చేసింది. అయితే కొద్ది వారాలలోనే ఇది ప్రతిపక్ష రాజకీయ పక్షాలను చెదరగొట్టడానికి శ్రీమతి గాంధీ చేపట్టిన తెలివిమాలిన చర్యగా స్పష్టమయ్యింది.

1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 'గరీబీ హఠావో' నినాదంతో శ్రీమతి గాంధీ అధికారాన్ని గెలుచుకున్నారు. అయితే ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను శ్రీమతి గాంధీ ప్రభుత్వం నెరవేర్చని ఫలితంగా ప్రజలలో పెద్ద ఎత్తున అసంతృప్తి గూడుకట్టుకున్నది. 1974లో రైల్వే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె, బీహార్‌లో జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం–ఈ రెండూ నాడు ప్రజలలో నెలకొన్న అసంతృప్తికి తార్కాణాలు. శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లనేరదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఈ అసాధారణమైన అప్రజాస్వామిక చర్యకు శ్రీమతి గాంధీ పూనుకున్నారు. చిల్లర రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టిన ఈ చర్యను ప్రజాస్వామిక పరిరక్షణ కోసం ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున కదిలించడం ద్వారా వమ్ము చెయ్యవచ్చు.

దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించే నాటికి నేను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జాతీయ కార్యదర్శిగా, సిపిఐ(యం) కార్యకర్తగా పని చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యునివర్శిటీ (జె.ఎన్.యు)లో డాక్టరేట్ పరిశోధక విద్యార్థిగా ఉన్నాను. అప్పటికి ఎస్ఎఫ్ఐ స్థాపించి (1970) ఐదేళ్లు అయింది. కానీ విద్యార్థుల హక్కుల పరిరక్షణలో, ఇందిరా గాంధీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో సమరశీల సంఘంగా పేరు తెచ్చుకున్నది. ఈ కారణంగానే ఎమర్జెన్సీలో ఎస్ఎఫ్ఐ మీద దాడులు జరిగాయి. ఎస్ఎఫ్ఐకి చెందిన తొమ్మిది మంది కీలక ఆఫీస్ బేరర్లను, నాయకులను అరెస్టు చేసి అంతర్గత భద్రతా చట్టం (మీసా) కింద జైల్లో కుక్కారు. తదనంతరం మరో 60 మందిని మీసా చట్టం కింద జైలు పాల్జేశారు. దేశవ్యాప్తంగా వందల మంది విద్యార్థి నాయకులను, క్రియాశీల కార్యకర్తలను మరో నిర్బంధ చట్టం డిఐఆర్ కింద అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఈ నేపథ్యంలో అరెస్టుకి చిక్కకుండా అజ్ఞాతంలో ఉండి పని చేయమని పార్టీ నన్ను ఆదేశించింది. విద్యార్థి సంఘం జాతీయ స్థాయిలో కనీస కార్యకలపాలు నిర్వహించేలా చూడమని నాకు బాధ్యత అప్పచెప్పింది.

ఢిల్లీలో అధికారగణం జె.ఎన్.యు విద్యార్థుల మీద, విద్యార్థి సంఘం మీదా దాడులు ముమ్మరం చేసింది. జులై 7వ తేదీన వందలాది మంది పోలీసుల విశ్వవిద్యాలయ హాస్టళ్లను చుట్టముట్టి ఇంటరాగేషన్ పేరిట అనేక మందిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అందులో పది మందిని అదుపులోకి తీసుకుని మిగిలిన వారిని విడిచిపెట్టారు. ఎస్.ఎఫ్.ఐ నాయకత్వంలో జె.ఎన్.యు విద్యార్థులు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాన్ని నిర్వహించసాగారు. పోలీసులు విద్యార్థి సంఘం అధ్యక్షుడు డి.పి. త్రిపాఠీని అరెస్టు చేయ్యడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కర్కోటక పోలీసుగా పేరొందిన డి.ఐ.జి పి.యస్ భిందర్ పోలీసు యూనిఫారం లేకుండా హాస్టల్లోకి ప్రవేశించి ఎస్.ఎఫ్.ఐ కార్యకర్త ఒకరిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. అయితే డి.పి త్రిపాఠీ అనుకుని ప్రబీర్ పుర్కాయస్థను ఎత్తుకెళ్లారు. జరిగిన పొరపాటును సరిదిద్దుకోవడానికి బదులుగా పోలీసులు ప్రబీర్ మీద అక్రమ అభియోగాలు మోపి మీసా కింద అరెస్టు చేసి ఎమర్జెన్సీ ముగిసేంతవరకూ జైల్లో పెట్టారు. విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థి నాయకుడిని బహిష్కరించిన నేపథ్యంలో జె.ఎన్.యు విద్యార్థులు మూడు రోజుల పాటు సమ్మె చేశారు.

వివిధ భావజాలాలతో పలు విద్యార్థి సంఘాలలో పని చేస్తున్న విద్యార్థులందరూ దేశవ్యాప్తంగా ఐక్యమై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అజ్ఞాత జీవితం గడుపుతున్నప్పటికీ నేను విద్యార్థి సంఘం కార్యకలాపాలు నడిచేలా చూడడానికి వివిధ రాష్ట్రాలు తిరిగాను. కొన్ని చోట్ల అజ్ఞాత సమావేశాలు నిర్వహించాను. నాడు తమిళనాడు ముఖ్యమంత్రిగా డి.ఎం.కె పార్టీకి చెందిన కరుణానిధి ఉండడం, ఆయన ఎమర్జెన్సీని బహిరంగంగానే వ్యతిరేకించడంతో ఎమర్జెన్సీ వ్యతిరేక శక్తులు సమావేశాలు నిర్వహించుకోవడానికి చెన్నై సురక్షిత స్థావరంగా మారింది. ఇది పసిగట్టిన ఇందిర ప్రభుత్వం 1976 జనవరిలో కరుణానిధి ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చెయ్యడంతో ఆ గూడు కాస్తా చెదిరిపోయింది.

21 నెలల్లో ఎమర్జెన్సీ ముగిసిపోయింది. ఈ కాలంలో నా వ్యక్తిగత జీవితం కూడా అనేక మలుపులు తిరిగింది. సిపిఐ(యం)లో పనిచేస్తున్న తోటి కార్యకర్త బృందాతో నా వివాహం జరిగింది. మేం ఇద్దరం పాక్షికంగా అజ్ఞాత జీవితం గడుపుతున్నందున మా వివాహం ఒక కామ్రేడ్ నివాసంలో గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది. బృందా 'రీటా' అనే మారు పేరుతో, నేను 'సుధీర్' అనే మారు పేరుతో అజ్ఞాత జీవితం గడిపాం. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుండగా%ే%నన్ను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించిన మా అమ్మ కూడా ఈ కాలంలోనే మరణించి నాకు తీరని విషాదాన్ని మిగిల్చింది. నేను అజ్ఞాత జీవితం గడుపుతున్న మూలాన కొద్దికాలం అమ్మకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే బృందాతో వివాహమయ్యాక అమ్మను తీసుకొచ్చి మాతోనే ఒక చిన్న అవుట్‌హౌస్‌లో అట్టేపెట్టుకున్నాం. నాలుగు నెలలు తిరగకుండానే 54 ఏళ్ల వయసులో అమ్మ చనిపోయింది.

ఒక తరం పార్టీ కార్యకర్తలకు అప్పుడే మొదలైన ఉద్యమ జీవితంలో ఎమర్జెన్సీ అనేక అనుభవాలను మిగిల్చింది. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామిక హక్కులలో బోలుతనం ఏమిటో అర్థమయ్యేలా చేసింది. ప్రజాస్వామ్య హక్కుల పట్ల బేఫర్వాగా ఉండకూడదని తెలియజెప్పింది. అలాగే ప్రజల మధ్య ఉండి పనిచేయడం, ముఖ్యంగా విద్యార్థులతో కలిసి పని చెయ్యడం ద్వారా శ్రమకోర్చి సాధించుకున్న హక్కులను చేజారనీకుండా పరిరక్షించుకునేది అంతిమంగా ఆ ప్రజలే అన్న సత్యం బోధపడింది.

ఎమర్జెన్సీ కాలంలో చురుగ్గా పని చేసి తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్న ఎస్.ఎఫ్.ఐ నాయకులు, కార్యకర్తలు తదనంతర కాలంలో సిపిఐ(యం) అగ్ర నాయకులుగా ఎదిగారు. మాణిక్ సర్కార్, కొడియేరి బాలకృష్ణన్, సీతారాం ఏచూరి, యం.ఎ.బేబి వంటి వారు ఈ కోవకు చెందినవారే. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేక మంది వారి, వారి రాష్ట్రాలలో వివిధ రాజకీయ పార్టీలలో అగ్ర నాయకులుగా ఎదిగారు.

యాభై ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మన దేశ ప్రజాస్వామిక వ్యవస్థ మీద తొలిసారిగా జరిగిన దాడిగా 'ఎమర్జెన్సీ' అందరి మదిలో నిలిచిపోతుంది. అయితే ఇది హఠాత్ పరిణామంగా భావించరాదు. 1950ల నుంచే ప్రజల ప్రజాస్వామిక హక్కుల మీద, పౌరహక్కుల మీద క్రమేణా పెరుగుతూ వచ్చిన దాడులకు కొనసాగింపుగా జరిగిన పెను దాడిగా మనం గుర్తించాలి.

అలాగే ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులను ఎమర్జెన్సీ కాలంతో సాపత్యం పెట్టి చూడడం కూడా పొరబాటు. గత పదకొండేళ్లుగా మోదీ హయాంలో సాగుతున్న పాలనను 'అప్రకటిత ఎమర్జెన్సీ'గా పేర్కొనడం కూడా సరైన అవగాహన కాజాలదు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగ సూత్రాల మీద జరుగుతున్నది సంస్థాగతంగా నిరంకుశత్వాన్ని నెలకొల్పుతున్న దొంగ దాడి.

## రైల్వే సూపర్ యాప్ వచ్చేసింది.. ఇక అన్ని సేవలూ ఒకేచోట

మొదటిపేజీ తరువాయి

రైల్వేకు సంబంధించిన అన్ని సేవలూ ఒకేచోట అందించే సూపర్ యాప్ అందుబాటులోకి వచ్చింది. తొలుత స్వరైల్ పేరిట ఈ సూపర్ యాప్‌ను పరీక్షించిన రైల్వే శాఖ.. తాజాగా రైల్‌వన్ పేరిట పౌరులందరికీ అందుబాటులోకి తెచ్చింది. దీని సాయంతో రిజర్వ్‌డ్/ అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు, ప్లాట్‌ఫామ్ టికెట్లు, రైళ్ల ఎంక్వైరీ, పీఎన్‌ఆర్, జర్నీ ప్లానింగ్, రైల్ మదద్, ఫుడ్ ఆన్ ట్రైన్ వంటి సేవలు పొందొచ్చు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

రైల్‌వన్: సూపర్ యాప్ రిజిస్ట్రేషన్.. స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ ఇదీ!

సూపర్ యాప్‌లో ప్రస్తుతానికి అందుబాటులోకి వచ్చిన సేవలన్నీ ఆన్‌లైన్‌లో, యాప్ రూపంలో వేర్వేరుగా అందుబాటులో ఉన్నాయి. ఒక్కో సేవకు ఒక్కో యాప్ ఉంది. వీటన్నింటినీ ఒకేచోట అందించడమే ఈ సూపర్ యాప్ లక్ష్యం. దీన్ని కొన్ని నెలలుగా పరీక్షించిన రైల్వేశాఖ.. ఎట్టకేలకు యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. మున్ముందు మరిన్ని సేవలను ఇందులో జోడించే అవకాశం ఉంది. ఈ యాప్‌ను అభివృద్ధి చేసిన సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లాంచ్ చేశారు.

## బనకచర్ల విషయంలో కాంగ్రెస్ మొద్దునిద్రను లేపింది భారాసనే

మొదటిపేజీ తరువాయి

పాత అబద్ధాలనే మళ్లీ ప్రచారం చేస్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని ఇప్పటికీ ఎందుకు అడగట్లేదని ప్రశ్నించారు. చంద్రబాబు పట్ల చూపుతున్న గురుభక్తికి ఇది నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే, లెక్కకు మించి అబద్ధాలు ప్రచారం చేస్తూ.. భారాసపై చేస్తున్న రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు.

## కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్లకు అంకురార్పణ: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పోలవరం–బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

"పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదు"అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

## భూదాన్ భూముల్లో ప్రహరీగోడ నిర్మాణం.. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల భూముల వ్యవహారంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హైకోర్టు స్టే విధించినా ప్రహరీగోడ నిర్మిస్తున్నారంటూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. రంగారెడ్డి కలెక్టర్‌తోపాటు ప్రతివాదులుగా ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

మహేశ్వరం మండలం నాగారంలోని 181, 182, 194, 195 సర్వే నంబర్లలోని భూదాన్ భూములను ఆక్రమించారంటూ పిటిషన్ దాఖలు కాగా.. ఆయా భూములకు సంబంధించి లావాదేవీలు జరపొద్దని, వాటిని నిషేధిత జాబితాలో చేర్చాలని హైకోర్టు ఆదేశించింది. కోర్టును ఆదేశించినా ప్లాట్ల చుట్టూ ప్రహరీగోడ నిర్మిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు ఫొటోలను అందించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది.

## అవును.. నేను అదృష్టవంతుడినే: సీఎం సిద్ధరామయ్య



బెంగళూరు: తనను అదృష్టవంతుడిగా పేర్కొంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. 'అవును.. నేను అదృష్టవంతుడినే. అందుకే ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాను' అన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ పట్ల అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యే బీఆర్ పాటిల్.. మంగళవారం "సిద్ధరామయ్య లాటరీ కొట్టారు. ఆయన్ను సోనియాగాంధీకి పరిచయం చేసింది నేను. ఆయన అదృష్టం బాగుండి సీఎం అయ్యారు. నాకు ఏ గాడ్ ఫాదర్ లేరు. నేను సూర్జేవాలాను కలిసి చెప్పాల్సిందంతా చెప్పా. ఏం జరుగుతుందో చూద్దాం" అంటూ చేసిన వ్యాఖ్యల వీడియో చర్చనీయాంశంగా మారడంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పైవిధంగా స్పందించారు.

ఒక్క జిల్లాలోనే 20కి పైగా గుండెపోటు మరణాలు.. సీఎం సిద్ధరామయ్య ఆందోళన

మరోవైపు, తన నియోజకవర్గం అలంద్‌లో పేదలకు ఇళ్ల కేటాయింపులో అవినీతి జరిగిందంటూ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఇటీవల ఆరోపించారు. వీటిని తోసిపుచ్చిన గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ కేటాయింపులు పారదర్శకంగానే జరుగుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పాటిల్ విమర్శల తర్వాత మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజు కాజే, బేలూర్ గోపాల కృష్ణ సైతం తమ సొంత ప్రభుత్వంపై అసంతృప్తిని బయటపెట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాలు, పార్టీలో ఉన్న అసమ్మతిని నియంత్రించేందుకు అధిష్ఠానం ఆదేశాల మేరకు రణ్‌దీప్ సూర్జేవాలా బెంగళూరు చేరుకొని ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా సూర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నాయకత్వ మార్పులేదని స్పష్టం చేశారు. సీఎం మార్పు ఊహాగానాల వెనక భాజపా కుట్ర ఉందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు నిలిచిపోవాలని ఆ పార్టీ కోరుకుంటోందన్నారు.

## కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించేందుకు జగన్ ప్రయత్నించారు. జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడలేదు. జగన్ దిగిపోయి.. చంద్రబాబు సీఎం కాగానే జలాల సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు. నీటి కేటాయింపుల గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు?ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రోజూ దిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు ఎలాంటి ప్రయత్నం చేయట్లేదు. చావుబతుకుల్లో ఉన్న భారాసను బతికించాలని భాజపా నేతలు చూస్తున్నారు.

### బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు

పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం తిప్పి పంపడం తాత్కాలికమే. ఈ ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు. పునఃపరిశీలన తర్వాతైనా ఈ ప్రాజెక్టు మళ్లీ తెరమీదకు వస్తుంది. మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలి. 11 ఏళ్లుగా తెలంగాణను కేంద్రంలోని భాజపా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రానికి అన్యాయం చేస్తోన్న భాజపాపై పోరాటం ఉద్ధృతం చేయాలి"అని సీఎం రేవంత్ అన్నారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## 'కస్టడీ మరణం' క్షమించరానిది.. CBIకి బదిలీ - సీఎం స్టాలిన్



తమిళనాడులో సంచలనం రేపిన అజిత్ కుమార్ (29) అనే సెక్యూరిటీ గార్డు కస్టడీ మరణం పై ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ కు అప్పగిస్తున్నట్లు ప్రకటించింది. పోలీసుల చర్య క్షమించరానిదని పేర్కొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ .. దర్యాప్తులో ఎటువంటి సందేహాలకు తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే సీబీఐకి అప్పగించాలని ఆదేశించినట్లు వెల్లడించారు.

"దర్యాప్తులో భాగంగా వెళ్లిన అజిత్ కుమార్ అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయాడని తెలిసి షాక్‌కు గురయ్యా. విచారణ సమయంలో పోలీసులు దాడి చేయడం వల్లేనని తెలిసింది. ఈ చర్యలను ఎవ్వరూ సమర్థించరు. కొందరి పోలీసుల చర్య క్షమించరానిది. మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరిస్తున్నా. ఈ కేసుకు సంబంధించి తొలుత ఆరుగురు పోలీసులను సస్పెండ్ చేశాం. ఆ తర్వాత హత్య కేసులో ఐదుగురు అరెస్టు అయ్యారు. జిల్లా ఎస్పీని పక్కనపెట్టాం. డీఎస్పీపై సస్పెన్షన్ వేటు వేశాం" అని సీఎం పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడానని, ఈ కేసును నిజాయతీగా, పారదర్శకంగా విచారణ జరిపించి న్యాయం చేస్తాననే హామీ ఇచ్చినట్లు చెప్పారు.

ఒకే జిల్లాలో 20కి పైగా గుండెపోటు మరణాలు.. సీఎం సిద్ధరామయ్య ఆందోళన

"ఈ విషయంపై సీబీ–సీఐడీ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ అంగీకరించింది. అయినప్పటికీ ఐదుగురు పోలీసులపై ఆరోపణలున్నాయి. ఎటువంటి సందేహాలకు తావివ్వకూడదనే ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ కి బదిలీ చేయాలని ఆదేశించా" అని ముఖ్యమంత్రి స్టాలిన్ వెల్లడించారు. సీబీఐకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. పోలీసులు ఎల్లప్పుడూ మనవతా దృక్పథంతో వ్యవహరించాలని ఎప్పుడూ చెబుతుంటానని, ఇటువంటి ఉల్లంఘనలను ఎన్నడూ ఆమోదించనన్నారు.

శివగంగై జిల్లా తిరుప్పువనం సమీపం మడపురంలోని ప్రసిద్ధ భద్రకాళియమ్మన్ ఆలయానికి ఇటీవల వచ్చిన ఇద్దరు మహిళా భక్తుల నగలు అపహరణకు గురయ్యాయి. ఈ కేసులో ఆ ఆలయ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న అజిత్‌కుమార్‌తో పలువురిని పోలీసులు విచారించారు. ఈ క్రమంలో అజిత్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది. దీంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం పోస్టుమార్టం నివేదికలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. అతని తల, చేతులు, నడుము, పాదాలు.. ఇలా శరీరంపై మొత్తం 18 చోట్ల తీవ్ర గాయాలున్నట్లు గుర్తించారు. అంతర్గత అవయవాల్లోనూ రక్తస్రావం అయ్యిందని, గొంతును తీవ్రంగా నొక్కినట్లు వెల్లడైంది.

# కేంద్ర మంత్రి అమిత్ షా జిల్లా పసుపు రైతుల కల ఎక్కడ నెరవేరింది

**- ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతిరెడ్డి అమిత్ షాను కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం**

**- ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున తరలి రావాలి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 01 :**

గత నెల 29వ తేదీన పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా పసుపు రైతుల కల నెరవేరిందని సభలో అన్న విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లా, జగిత్యాల జిల్లా పసుపు రైతుల కల ఎక్కడ నెరవేరిందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతిరెడ్డి అమిత్ షా ను కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో అన్నారు. పసుపు మూడు కార్యాలయాన్ని ఇప్పటికే మూడుసార్లు ప్రారంభించారని, పసుపు రైతులకు బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందని అన్నారు.ఇంతవరకు పసుపు బోర్డు లో కార్యవర్గం లేదని ఎద్దేవా చేశారు.గతంలోపసుపు రైతులు ఉద్యమాలు చేస్తే ఇప్పటివరకు వారి పైన కేసులు ఉన్నాయని అన్నారు. పసుపు రైతుల పైన ఉన్న కేసులను కేంద్రం ఎందుకు



కొట్టేయలేదని అన్నారు.నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు పేరు పైన అమిత్ షా రావడం స్థానిక సంస్థల స్టంటేనని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.పసుపు రైతులను మభ్యపెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుందని,నిజామాబాద్ జిల్లా పసుపు రైతులు బిజెపి చెప్పే మాయ మాటలు నమ్మరని అన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ స్థాయి సమావేశంలో,రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ముఖ్యఅతిథి హాజరై ఈ సందర్భంగా మాట్లాడినారు.ఈ నెల4న జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృస్థాయి సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే వస్తున్నారని, పార్లమెంట్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్బీ స్టేడియంలో జరిగే సమావేశానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అన్ని విభాగాల అనుబంధ సంస్థల అధ్యక్షులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని అన్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ,బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, మాజీ



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు,డిసిసి అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 01 :**





వన మహోత్సవంలో కీలకమైన నర్సరీల నిర్వహణలో మరింతగా మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.మంగళవారం ఆయన ఇందల్వాయి మండలం గౌరారంలో కొనసాగుతున్న నర్సరీని తనిఖీ చేశారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇళ్ల వద్ద నాటే మొక్కలను, అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఉద్దేశించిన మొక్కలను వేరువేరుగా విభజిస్తూ పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. వచ్చే సీజన్ వన మహోత్సవం కోసం ఇప్పటి నుండి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి గురించి తన వెంట ఉన్న ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 32 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ తెలుపగా, 29 గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 7 ఇళ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, మూడు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తదితరులు ఉన్నారు.

# విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

**- రేషన్ షాపును సందర్శించి సన్నబియ్యం పంపిణీపై ఆరా**

**- భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన**

**- ఎరువుల పంపిణీ కేంద్రం తనిఖీ**

**- పశు వైద్యశాల సందర్శన**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 01**

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపారు.తహశీల్ కార్యాలయంతో పాటు రేషన్ షాపు,ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్థానికంగా గల గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించి పనితీరును పరిశీలించారు.ముందుగా తహశీల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 3480 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వెంకట్ రావు తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు.వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్



చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందల్వాయి లోని 12 నెంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్దిదారులకు మూడు నెలలకు సంబంధించి ఒకేసారి అందించిన సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో జరిగిందా అని డీలర్ ను ప్రశ్నించారు. జూన్ నెలాఖరు నాటితోనే పంపిణీని పూర్తి చేశామని తెలుపగా, కలెక్టర్ రికార్డులలో వివరాలను పరిశీలించారు. అక్కడి నుండి కలెక్టర్ స్థానికంగా గల ఎరువుల పంపిణీ కేంద్రానికి చేరుకొని, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, అవసరమైన ఎరువులు సక్రమంగానే అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని రైతులు తెలుపగా, జిల్లాలో యూరియా సహా ఇతర అన్ని



ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రస్తుత అవసరాలకు సరిపడా ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగానే ఎక్కువ నిలువలను సమకూర్చుకోవాలనే ఆదుర్దా వద్దని హితవు పలికారు. ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించారు. అవసాన దశలో ఉన్న భవనాన్ని గమనించి, అవసరమైన మరమ్మతులు చేయించాలని డాక్టర్ గంగా ప్రసాద్ కు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ**

**- జిల్లా కలెక్టర్ తో భేటీ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 01 :**



మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు – భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని చైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న తోడ్పాటును అర్హులైన మైనార్టీ మహిళలు వినియోగించుకునేలా చొరవ చూపాలని కోరారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ను కోరారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా ప్రాంతాల్లో ముస్లిం స్మశాన వాటికలకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, మైనార్టీలు నివసిస్తున్న ప్రాంతాలలో తగు సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మైనార్టీ విద్యా సంస్థలలో సదుపాయాలు మెరుగుపరుస్తూ, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా చూడాలన్నారు. మైనార్టీలు వివక్షకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షణ జరుపుతున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం మైనారిటీ వర్గాల నుంచి కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ భేటీలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యధికంగా వరి సాగు చేసే రాష్ట్రంగా తెలంగాణ

**- పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తా ఇంచార్జ్ మంత్రి సీతక్క**

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 01**

జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తా ఇంచార్జ్ మంత్రి సీతక్క అన్నారు. పార్లమెంటరీ స్థాయి కాంగ్రెస్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా అంటేనే వ్యవసాయమని అన్నారు. రాష్ట్రంలో అందరి కంటే ముందే వరి నాట్లు నాటుతారని తెలిపారు. ఈ జిల్లాకు ఇంచార్జ్ మంత్రి కావటం తన అదృష్టమని అన్నారు.
ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ బనక చర్ల విషయంలో వాటర్ బోర్డు కమిషన్ తెలంగాణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఆ తీర్పు ను బి.అర్.ఎస్. విజయం అని చెబుతున్నారన్నారు. సీఎం రేవంత్ సర్కార్ కృషి వల్లే బనక చర్ల ప్రాజెక్టు పై తెలంగాణ కు అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. రాజ్యాంగాన్ని



ఆరెస్సెస్, బీజేపీ నిర్వీర్యం చేసే పనిలో ఉన్నాయని పేర్కొన్నారు. బిజెపి కామన్ సివిల్ కోడ్ ను అమలు చేయాలని చూస్తోందన్నారు. దీనిపై ఖర్గే దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఎమ్ చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో అత్యధికంగా వరి సాగు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నాడు.. కాంగ్రెస్ వరి వేస్తే 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు.



దక్షిణ భారత దేశంపై బిజెపివివక్ష చూపుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీ చేయటం లేదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా పని చేయాలని సూచించారు. గత బి.అర్.ఎస్. ప్రభుత్వం తప్పుడు సర్వేలతో.. వచ్చేది మా ప్రభుత్వం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన పనులు చెప్పడం లో ఫెయిల్ అవుతున్నామని పేర్కొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష, జరిమాన

**- వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజావెంకట్ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 01 :**



నిజామాబాద్ నగర పరిధిలో మద్య సేవించి వాహనాలు నడిపిన 11మందికి జైలు శిక్ష, 6గురికి జరిమాన విధించినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో భాగంగా 17మంది పట్టుబడ్డారని తెలిపారు.వారికి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి మంగళవారం జిల్లా కోర్టులో హాజరు పరిచారని పేర్కొన్నారు. స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ 11మందికి జైలు శిక్ష, 6గురికి జరిమానా విధించినట్లు తెలిపారు.

# భూసేకరణ ప్రక్రియలో జాప్యానికి తావు ఉండొద్దు

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 01**

జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియ, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇదివరకటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించేలా కృషి చేయాలని సూచించారు. బోధన్ – బాసర్ – భైంసా రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూమికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. 63వ నెంబర్



జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధి, జానకంపేట – బాసర రోడ్డు వెడల్పు, నిజామాబాద్ – నర్సీ రోడ్డు మార్గంలో అర్సపల్లి వద్ద ఆర్ యూ బీ నిర్మాణం, మేడ్చల్ నుండి ముద్ఖేడ్ వరకు రైల్వే డబ్లింగ్, సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణం తదితర పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ,



భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, ఎస్సారెస్పీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రంగాధమునిపల్లి లో కరెంట్ కష్టాలు

**గొల్లపెల్లి (మన వెలుగు) జులై 01 :**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి, రంగాధ మునిపల్లి లో గత కొని రోజుల నుండి విద్యుత్ సరఫరా జరగడం లేదని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.
స్థానిక విద్యుత్తు శాఖ, అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం ఏడు గంటల తర్వాత గ్రామంలో బయటకు వెళ్లే పరిస్థితి లేదని వాపోయారు.చుట్టుపక్క గ్రామాల్లో విద్యుత్తి ఉంటుంది ఒక రంగదామునిపల్లి గ్రామంలో మాత్రమే సమస్యగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంటున్నారు

# ప్రభుత్వ సొమ్ములపై సీత కన్ను!

- కబ్జాల ప్రశ్నల కురిపిస్తే కళ్ళు ఎర్ర చేస్తారా!
- రైతులే కదా కబ్జాలు చేసేదంటూ సమర్ధించడం ఏమిటి?
- సోషల్ మీడియాకు ఉన్న బాధ్యత తమరుకు లేదన్నట్లేనా!
- ఇదెక్కడ మండలం మెజిస్ట్రేట్ రూల్ సారు
- ధనికులే తప్ప పేదలకు పని చేయని కార్యాలయమా!







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలోని జరుగుతున్న ప్రభుత్వ సొమ్ములను అధికారులు సీతకన్నగా చూస్తున్నారు. కబ్జాలు జరుగుతున్నాయని మీడియా మిత్రులు ప్రశ్నిస్తే వారిపై కన్నెర్ర చేస్తూ గంభీరంగా వాదనకు దిగే పరిస్థితి దాపురిస్తుంది. రైతులే కదా! కబ్జాలు చేసేది? అంటూ సమర్ధించటం దమ్మపేట మండలంలో సంచలనం సృష్టిస్తుంది. సోషల్ మీడియాలకు ఉన్న బాధ్యత సైతం ప్రభుత్వ అధికారికి లేనట్లుగా ఉంటుందంటూ అయ్యా తాసిల్దార్ మండల మేజిస్ట్రేట్ రూల్ ఇదేనా! సామాన్యులకు పనికిరాని తాసిల్దార్ కార్యాలయం బడా బాబులకు మాత్రమేనా! అన్నట్లుగా వ్యవహరించటంపై పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికే మండలంలో పలు సర్వే నెంబర్లలో అనేక వందల ప్రభుత్వం భూములు కబ్జాలు జరుగుతున్న సందర్భంలో కొందరు తాసిల్దార్లు లు నిజాయితీగా బాధ్యతగా పనిచేస్తే వారిని తక్షణమే కబ్జా రాయుళ్ల బదిలీలు చేయటం నాయకులకు అనుకూలంగా ఉండే అధికారులను తెచ్చుకోవటం జరుగుతున్న సందర్భం అందరికీ తెలిసిన విషయమే! అటువంటి విధానంలో ఓ అధికారి బాధ్యత రహితంగా నడుచుకోవడం నియోజకవర్గంలోనే సంచలనం సృష్టిస్తుంది.

**పిడిఎఫ్ ప్రతినిధులకు సోషల్ మీడియా కు ఉన్న బాధ్యత మీకు లేనట్లేనా సారు**

దమ్మపేట పట్టణంలోని కొందరు ఇప్పటికే ప్రభుత్వం భూములను కబ్జాలు చేసి వాటిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టేటస్కో వంటి ఆర్డర్లను సైతం పొందిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. మరికొందరు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి భవంతులను సైతం కట్టుకొని దర్జాగా అనుభవిస్తున్న సందర్భాలు లేకపోలేదు. మరికొందరైతే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే మాకేంటి అన్నట్లుగా మాజీలు సైతం బహుళ అంతస్తులు నిర్మించుకొని ఎదేచిగా అనుభవిస్తున్నారు. ఇటువంటి ఎన్నో ప్రభుత్వం భూములు కబ్జాలకు గురై కనుమరుగవుతుంటే కాపాడే పరిస్థితి లేకపోయినప్పటికీ కొందరు అధికారులు నిజాయితీగా పనిచేస్తే తక్షణమే బదిలీలు చేయటం సర్వసాధారణమైంది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో వందల ఎకరాలు భూములు కబ్జాలు గురి అవుతున్నాయని సోషల్ మీడియా నడుం కట్టి అధికారులకు కళ్ళకు కట్టినట్లు చూపించినప్పటికీ వాటిపై సీత కన్ను వేసి కబ్జారాయులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ రైతులే కదా! అంటూ ఉచ్చరిస్తూ వారికి వత్తాసు పలుకుతున్న వారిపై చర్యలు శూన్యమేనా! ఇటువంటి వారి ములకత్తు అయినా బరువు ఎంత? అంటూ మండలంలో ప్రజలు భారీ స్థాయిలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**కబ్జాలు జరుగుతున్నాయని మీడియా ప్రశ్నిస్తే కళ్ళు ఎర్ర చేయటం గంభీరంగా గర్జిస్తూ హితవు పలకటం వారి నైజం**

తాసిల్దార్ కార్యాలయంలోని జరుగుతున్న అనేక అక్రమాలపై మీడియా సోదరులు తాసిల్దారుని ప్రశ్నించడం జరిగింది ఆ సందర్భంలో వారి ప్రతాపం భయభ్రాంతులను గురి చేసే విధంగా ఉందని మీడియా సోదరులు చెబుతున్న మాట కబ్జాల మాట దేవుడెరుగు వారు నడుచుకున్న విధానం చూస్తే కళ్ళు ఎర్ర చేయటం గంభీరంగా కేకల వేయటం ఎదుట వ్యక్తికి భయం గుప్పెట్లను కలిగే పరిస్థితిని ఏర్పడు చేయటం వంటి నైజంగా మారింది ఇటువంటి సందర్భం వీరికి కొత్త ఏం కాదట గతంలో వీరు చేసిన ప్రదేశాలలో డిప్యూటీ తాసిల్దారుగా నడుచుకునే సందర్భాలలో అనేక సంఘటనలను ఒళ్ళు గబ్బర్ పరిచే విధంగా ఉన్నాయని కొందరు గ్రామస్తులు నేటికీ ఆయా గ్రామాలలో గుర్తు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి మండల మెజిస్ట్రేట్ కు విధులు పట్ల ప్రభుత్వ ఆస్తులు పట్ల బాధ్యత కలిగే విధంగా క్రమశిక్షణ నేర్పితే ప్రభుత్వం భూములు కబ్జాలు జరగకుండా ఉండేందుకు కృషి చేస్తారని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు

# సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి సిగాచి పరిశ్రమను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి
- ఇస్నాపూర్లో ప్రభుత్వ ట్రామా కేర్ ఏర్పాటు చేయండి
- అసంఘటితరంగ కార్మికులకు ప్రమాద బీమా కోటి రూపాయలు కల్పించండి

పటాన్చెరు మండలంసిగాచి పరిశ్రమ దుర్ఘటనను ఒక గుణపాఠంగా తీసుకుని రాబోయే రోజుల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని.. పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.

మంగళవారం సిగాచి పరిశ్రమను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహా, పొంగులేటి సుధాకర్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు లతో



కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ సందర్శించారు. దుర్ఘటన జరిగిన పరిశ్రమలోని వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పాశమైలారంలో వేలాది బల్క్ డ్రగ్స్, ఫార్మా, కెమికల్ పరిశ్రమలు తమ ఉత్పత్తులను కొనసాగిస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా పలు పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించకుండా.. శిక్షణ లేని దినసరి కార్మికులతో రియాక్టర్లు, బాయిలర్లు నడిపిస్తున్నారని.. దీని మూలంగా భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. యాజమాన్యాల కక్కుర్తి మూలంగా కార్మికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పని చేయాల్సిన దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంలో ప్రభుత్వం. ప్రత్యేక కమిటీని మించి పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టి. భవిష్యత్తులో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పటాన్చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిద్ధం అవుతున్నప్పటికీని.. ఇస్నాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రామా కేర్ ద్వారా ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సత్వర వైద్యం అందించగలుగుతామని తెలిపారు.అదే విధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల కు చెందిన నిరుపేద ప్రజలు పొట్టకూటి కోసం స్థానిక పరిశ్రమలలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారని.. వారికోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు.. 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందించేలా. యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## భారత్ బంద్ లో భాగంగా భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో పరిగి బస్టాండ్ వద్ద రాస్తారోకో

- గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో బస్టాండ్ కూడలిలో భారత్ ముక్తి మోర్చా, జాతీయ ఓబీసీ మోర్చా బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెటవర్క్ మన్యావర్ వామన్ మేశ్రమ పిలుపు మేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19 (1)(ఎ ) ఆర్టికల్ 19 (1)(బి) ప్రకారం రాజ్యాంగభద్ధంగా రాస్తారోకో బంద్ నిర్వహించడం జరిగింది ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం పీపల్స్ రిప్రెసెంటేషన్ యాక్ట్ 1951 ప్రకారం ఫ్రీ ఫైర్ , ట్రాన్సపేరెంట్ పరదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి కానీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా 1989 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎం మిషన్ లను తీసుకొచ్చి ఓట్లను దొంగలించారని ఈవీఎం మిషన్ తీసుకోరావడానికి బీజేపీ సహకరించింది.ప్రజా స్వమ్యాని హత్య చేయడంలో ఎన్నికల సంఘం ముఖ్య పాత్ర వహిస్తుంది అని అన్నారు. దేశంలో జరుగుతున్నా అన్ని అనర్థలకు ముఖ్య కారణం ఈవీఎం మిషన్ కాబట్టి ఈవీఎం బ్యాన్ చేసి బ్యాలేట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిచాలని, ఓబీసీ అన్ని కులాల కులగణన చేసి మండల్ కమిషన్ ను పూర్తిగా అమలు చెయ్యాలి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా బీజేపీ కాంగ్రెస్ ఓబీసీ లకు జనాభా లెక్కలు చెయ్యకపోవడం చాలా దురదుష్టకారం అని అన్నారు. బీహార్ లోని బౌద్ధ విహారను బ్రాహ్మణులూ ఖాళీ చెయ్యాలి బుద్దిస్ట్ బిక్కు లకే అప్పగించాలని మద్దతుగా బంద్ నిర్వహించడం జరిగింది.రాజ్యాంగ వ్యతిరేక వాక్ బోర్డ్ బిల్లు ను ఉపసంహారించు కోవాలి బీజేపీ ప్రభుత్వం. బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచ్చితంగా వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పైన రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమా కారులు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, జిల్లా దళిత సంఘం నాయకులు రాములు, బహుజన సేన జిల్లా అధ్యక్షులు వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్,జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, జిల్లా నాయకులు ఉద్యమా కారుడు శ్రీను నాయక్, గణేష్, వినోద్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి వి. పాండు నాయక్, జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, బాబు, తదితర సామజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- ఎం.నరేందర్,ఎం.సుధాకర్, టీయూసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 01 :**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను శ్రామిక భవన్, కోటగల్లిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టీయూసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్లైన కేజీబీవీ, మోడల్ స్కూల్, అంగన్వాడి సిబ్బందికి కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. కార్మికుల సాధించుకున్న హక్కులను సైతం మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీయూసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి డి.కిషన్, జిల్లా నాయకులు సాయన్న, కిరణ్, రవికుమార్, గంగాధర్, చరణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ లో జూలై 3 నుండి పంచమ అఖండ హరినామ సప్తఃస్మరణ

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 01 :**





నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వేల్పూర్ రెవెన్యూ శివారులో గల శ్రీ గోవింద సాయి దివ్య యోగాశ్రమము, శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని శ్రీ గోవిందగిరి కళ్యాణ మండపంలో పంచమ వార్షికోత్సవ అఖండ హరినామ సప్తః స్మరణ తేది:03-07-2025 గురువారం నుండి తేది:10-07- 2025 గురువారం వరకు 7 రోజులు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కార్యక్రమ సమన్వయకర్తలు కంకణాల రాజేశ్వర్, కొండ అశోక్ గౌడ్ మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ,జూలై 3 గురువారం ఉదయం బెంగళూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ రాఘవేంద్ర స్వామి అమృత హస్తాలతో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమానికి శ్రీకారం చుడతారని అన్నారు. అనంతరం సింహాసనాధీశులై సరస్వతి వీణను ధరించి, సామూహిక ఆధ్యాత్మిక భజనలు చేస్తారని అన్నారు. సప్త కొనసాగే వారం రోజులపాటు ప్రతిరోజు "గురుపాదుక పూజోత్సవం" నిర్వహిస్తారని అన్నారు. భక్తులను ఉద్దేశించి రాఘవేంద్ర స్వామి వారి ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందని అన్నారు. 2021లో అఖండ హరినామ సప్తహ స్మరణ ఆరంభించి నాలుగు వసంతాలు దిగ్విజయంగా పూర్తయ్యాయని అన్నారు. రోజువారి సాయి సేవకులు సాయి సేవలో తరిస్తారని అన్నారు. ప్రసాద వితరణ ఉంటుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఆసక్తిగల భక్తజనులు, భజన కళాకారులు, సమస్త భక్తులు పంచమ అఖండ హరినామ సప్త: స్మరణ బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని ఆశ్రమాలయ వ్యవస్థాపకులు, కుండలిని జ్ఞానయోగి, అవధూత బ్రహ్మ, స్పర్శజ్ఞాని శ్రీ శ్రీ శ్రీ గోవింద గిరి స్వామి, శ్రీ పాండురంగ విఠలుని కృపకు పాత్రులు కాగలరని కంకణాల రాజేశ్వర్ కోరారు.

# తెలంగాణ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రామచందర్ రావు

**- శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 01 :**



భారతీయ జనతా పార్టీ వేద కన్వెన్షన్ లో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువతో సత్కారించి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రామచందర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని.పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు.రామచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసారు.రామచందర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందనే విశ్వాసం ఉందని అన్నారు.కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవం తంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారా యణ ఆశాభావం వ్యక్తం చేశారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
బుధవారం జులై 02 2025

# అందుకే చాలా ఆఫర్స్ వదులుకున్నాను: సప్తమి గౌడ







‘తమ్ముడు’లజో తాను పవన్ కల్యాణ్ అభిమానినని.. తన పాత్రకు మహిళా ప్రేక్షకులంతా ఫిదా అవుతారంటున్నారు నటి సప్తమి గౌడ ). నితిన్ ప్రధానపాత్రలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన ‘తమ్ముడు’ జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో ఆమె ఓ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సప్తమి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇందులో తాను రత్న అనే పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. ‘తమ్ముడు’ లగురించి సప్తమి చెప్పిన విశేషాలు తన మాటల్లోనే..

**హార్స్ రైడింగ్ నేర్చుకున్నా..**

‘కాంతార’ సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గర నుంచి “తమ్ముడు” కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. అది ఓకే అయ్యాక.. డైలాగ్ వెర్షన్ చెప్పారు. హార్స్ రైడింగ్ నేర్చుకోమన్నారు. అరకులో షూటింగ్ చేశారు. నితిన్ భుజానికి గాయం కావడంతో షూటింగ్ కొంత ఆలస్యమైంది. ఈ సినిమాలో వర్క్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. కొండలు, గుట్టల్లో హార్స్ రైడింగ్ చేయాల్సి వచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఎంతో ఆనందాన్నిచ్చింది.

**పవన్ కల్యాణ్ అభిమానిని..**

అంబరగొడుగు అనే ఊర్లో ఉండే రత్న అనే అమ్మాయి పాత్రనాది. తను పవన్ కల్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్‌కు ఒక భిన్నమైన లవ్ స్టోరీ కూడా ఉంటుంది. ‘కాంతార’ లుక్‌లా ఉన్నా.. క్యారెక్టర్ మాత్రం డిఫరెంట్‌గా ఉంటుంది. “తమ్ముడు” సీరియస్ సబ్జెక్ట్.. ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ అంబరగొడుగు వచ్చినప్పుడు వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. వీళ్లిద్దరూ ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. రత్న రేడియో జాకీ కాదు. ఈ సినిమా రిలీజ్ అయ్యేలోగా పవన్ కల్యాణ్ నటించిన ‘తమ్ముడు’ కచ్చితంగా చూస్తాను.

**నిడివి తక్కువ ప్రభావం ఎక్కువ..**

“తమ్ముడు” సినిమా నటిగా నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర కాదు.. కానీ ప్రభావవంతమైన పాత్ర. దాన్ని రాసేటప్పుడు బాగా ఎంజాయ్ చేసినట్లు డైరెక్టర్ చెప్పారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే.

**మహిళా ప్రేక్షకులు ఫిదా అవుతారు..**

“తమ్ముడు”లో నాతో పాటు లయ, దిత్య, వర్ష, స్వసిక.. అందరివీ కీలకమైన పాత్రలే. డిఫరెంట్‌గా, పవర్ ఫుల్‌గా ఉంటాయి. లయ గారు స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. నేను, వర్ష ఫైట్ సీక్వెన్స్‌లోనూ నటించాం. సినిమాల్లో హీరోతో డ్యాన్స్ వేసే హీరోయిన్ క్యారెక్టర్స్ చూస్తుంటాం. కానీ ఇందులో ఫైట్ చేసే హీరోయిన్స్‌ను చూస్తారు. మహిళా పాత్రలను ఇంత బలంగా తెరకెక్కించినందుకు మహిళా ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు.

**లవ్‌ట్రాక్ బాగుంటుంది..**

ఈ మూవీలో నితిన్‌తో నాకు లవ్ ట్రాక్ ఉంటుంది. మూవీలో రత్న, నితిన్ క్యారెక్టర్ కలవాలని ప్రేక్షకులు కోరుకుంటారు. దిల్ రాజు బ్యానర్‌లో చేయడం ఎంతో ఆనందంగా ఉంది. డైరెక్టర్ శ్రీరామ్ వేణు ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. మంచి అవుట్‌పుట్ కోసం టీమ్ ఎంతో శ్రమించింది. ఈ సినిమాను థియేటర్‌లో చూస్తేనే బాగా ఎంజాయ్ చేయగలరు.

**ఆ తరహా పాత్రలంటే ఇష్టం..**

నాకు కమర్షియల్ మూవీస్ చేయడం ఇష్టం. “తమ్ముడు” ఆ తరహా సినిమానే. ‘పుష్ప’లో రష్మిక చేసిన పాత్ర నాకు చాలా నచ్చింది. అలాంటి ఆఫర్స్ వస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. ‘కాంతార’ సక్సెస్ తర్వాత నాకు అదే తరహా పాత్రలు వచ్చాయి. అందుకే చాలా మూవీస్ వదులుకున్నాను. ఎక్కువ చిత్రాల్లో మీకు నేను కనిపించకపోవడానికి కారణమదే. డిఫరెంట్ రోల్స్ వస్తే తప్పకుండా చేస్తా. ప్రస్తుతం తెలుగులో మరో రెండు చిత్రాలతో పాటు తమిళంలో, కన్నడలో మూవీస్ చేస్తున్నా. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తా. భాషతో సంబంధం లేకుండా అన్ని చిత్రాల్లో నటించాలని కోరుకుంటున్నా.



## రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రం

గ్రామీణ నేపథ్యంలో కొత్తపల్లిలో ఒకప్పుడు ప్రస్తుతం వైవిధ్యమైన కథలతో ప్రయోగాలు చేస్తున్న రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా పేరే ఆసక్తికరంగా ’కొత్తపల్లిలో ఒకప్పుడు’ అని పెట్టారు. గ్రామీణ నేపథ్యం తో సాగే ఈ భావోద్వేగ కథ వెనక సున్నితమైన సామాజిక సందేశం కూడా ఉంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే ’కేరాఫ్ కంచరపాలెం’, ’ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య’ వంటి చిన్న సినిమాలతో పెద్ద సెన్సిబుల్ హిట్స్ అందించిన ప్రవీణ, ఈసారి మరింత లోతైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కథలో గ్రామీణ యువకుడు తన జీవితంలో ఎదురైన ఓ అనూహ్య సంఘటన, తరువాత ఎదుర్కొన్న ప్రయాణాన్ని చూపించ నుంది. మారుతున్న సమాజంలో గ్రామీణ సంస్కృతి, విలువలు, సంబంధాలు ఎలా మాయమవుతున్నాయనే విషయాన్ని ఈ చిత్రం లోతుగా చూపనుంది. కాగా ఈ మూవీలో రానా, పూర్తి గ్రామీణ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు చూడని ఓ మెలోడ్రామా టిక్, ఎమోషనల్ కోణంలో రానా నటనను ఈ సినిమాలో చూడబోతున్నాం. మేకర్స్ చెబుతున్న దానివల్ల ఇది రానా కెరీర్‌లో కొత్త మలుపు కావొచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు లాస్ ఏంజిల్స్‌కి చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ విజువల్స్ అందిస్తుండగా, ఈ ’కొత్తపల్లిలో ఒకప్పుడు’ త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే టైటిల్ పాయింట్, కాన్సెప్ట్ విషయంలో మంచి బజ్ క్రియేట్ అవ్వగా.

**ఇండియన్ సినిమాను ఉన్నతంగా నిలిపే యత్నం**


# ప్రత్యేకంగా సిద్ధం అవుతున్న వార్-2




ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘వార్ 2‘ ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు? ఎనర్జీ పరంగా దుమ్మురేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉండనున్నాయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్‌ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ ? హృతిక్ మధ్య ÷ట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది. ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే కాదు , ప్రేక్షకులందరికీ అది జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ ‘దేవర‘, హృతిక్ ‘÷టైర్‘ తర్వాత వీరిద్దరు కలిసి వార్ 2 చిత్రం చేస్తున్నారు. ఆగస్టులో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# క్లాప్ కొట్టేశారు

విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సంయుక్త కథానాయిక. టబు , విజయ్ కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించింది. ఈ వారంలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభం కానుందని వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా ఓ వినూత్నమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కనుంది. విజయ్ సేతుపతి ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.





# పవన్ షూటింగ్ స్పాట్‌లోకి చిరు ప్రత్యక్షం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడుపు తున్నారు. ప్రస్తుతం పవన్ చేస్తున్న ఈ సినిమాలు ఎప్పుడో విడుదల కావాలి. కాని ఆయన రాజకీయ పనుల వలన డిలే అవుతూ వచ్చాయి. ఇప్పటికే హరి హర వీరమల్లు చిత్ర షూటింగ్ పూర్తి చేయగా,ఈ మూవీని జూలై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పవన్ నటిస్తున్న మరో చిత్రం ఓజీ షూటింగ్ కూడా పూర్తైందని తెలుస్తుంది. సుజీత్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్‌లో మూవీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఇక పవన్ ఖాతాలో ఉన్న మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. అయితే ఈ మూవీ సెట్‌కి మెగాస్టార్ చిరంజీవి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రోజు ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టిన చిరంజీవి చిత్రీకరణను దగ్గరుండి వీక్షించారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది. ఇందులో చిరు షూటింగ్ సీన్?ను చూస్తుండగా, పవన్ కళ్యాణ్ పక్కనే ఉండడం మనం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా బ్రదర్స్ ఇద్దరు చాలా రోజుల తర్వాత కలిసి కనిపించడంతో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఈ చిత్రంలో రియల్ లైఫ్ సీన్‌ని హరీష్ ఎ÷-లాన్ చేసినట్టు సమాచారం. పవన్ కళ్యాణ్? ఆ మధ్య ఓ సందర్భంలో కారు రూఫ్?పై కూర్చొని ప్రయాణించడం మనం చూశాం. ఆయన కారు టాప్?పై కూర్చొని వెళుతుండగా, కారుకు ఇరువైపులా సెక్యూరిటీ, వెనకాల బైకులపై అభిమానులు వెళ్లారు. ఈ వీడియో అప్పట్లో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఇప్పుడు ఈ సీన్‌ని రీ క్రియేట్ చేసి సినిమాలో పెట్టనున్నాడట హరీష్ శంకర్. ఒకవేళ ఈ సీన్ సినిమాలో ఉంటే, థియేటర్లలో ఫుల్ విజిల్స్ పడడం పక్కా అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు.